UNIVERSAL
LIBRARY
OU_204860
UNIVERSAL
LIBRARY

శ్రీరస్తు.

# సనత్కుమార గృహవాస్తువు

ఆంధ్ర తాత్పర్యసహితము.

చెన్నపురి:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్సువారిచే

ప్రకటితము.

1921.

*All Rights Reserved.*

Printed by
V RAMASWAMY SASTRULU & SONS
at the "VAVILLA" PRESS,
MADRAS.—1921.

శ్రీరస్తు

సనత్కుమార

# గృహవాస్తువు.

---

శ్లో. బ్రహ్మేంద్ర యమ శ్చైవభార్గవాంగిరసావపి,
గౌతమ శ్చైవ గార్గ్యశ్చ మను ర్వ్యాసో భృగు
స్తథా విశ్వకర్మ ప్రభృతయో వాస్తువిద్యావిశా
రదాః, సర్వేశ్చ యత్కృతం శాస్త్రం సార
ముద్ధృత్య యత్నతః. సనత్కుమారో మతిమా
న్నమస్కృత్య స్వయంభువమ్, వక్ష్యతే యత్కృ
తం శాస్త్రం వాస్తుశోభన ముత్తమమ్. ౧

తా. చతుర్ముఖుఁడు, దేవేంద్రుఁడు, యముఁడు, బృహస్పతి, గౌతముఁడు, గార్గ్యుఁడు, మనువు, వ్యాసుఁడు, భృగువు, విశ్వకర్మ మొదలగు వారందఱును వేర్వేఱ రచించినశాస్త్రములన్నిటియందుండుసారములను సంగ్రహించి బుద్ధిమంతుఁడగుసనత్కుమారముని బ్రహ్మదేవునికి నమస్కరించి యీవాస్తుగ్రంథమును జేసెను. (ఈగ్రంథమునందుఁ జెప్పినచొప్పునమాసములు సంక్రాంతులు, తిథులు, వారములు, నక్షత్రములు,

యోగములు, కరణములు మొదలగువానిని విచా
రించి, గురుశుక్రమౌఢ్యములులేనిసమయముల యందు
గృహములను కట్టిచేసిన యాయింటివారలు, ఆయుష్య
ము, ధనధాన్యములు కలిగి సుఖింతురు).

## —— చాంద్రమాసఫలము. ——

శ్లో. గృహసంస్థాపనం చైత్రే ధనహాని గృహస్వామి
న్, వైశాఖే శుభదం విద్యాత్ జ్యేష్ఠేతు మరణం
ధ్రువమ్. ఆషాఢే గోకులం హంతి శ్రావణే భృత్య
వర్ధనమ్, భాద్రపదే ప్రజాపీడా ఆశ్వీజే కలహం
తథా, కార్తికే ధనలాభం స్యాత్ మార్గశీర్షే మ
హద్ధనమ్, పుష్యే చాగ్నిభయం విద్యాత్ మాఘే
చ బహుపుత్రవాన్. ఫాల్గుణే రత్నలాభం స్యా
న్మాసానాం చ శుభాశుభమ్, మాఘే చైత్రే ప్రమాదే
తు కార్తిక్యాం శ్రావణే తథా అన్యమాసం పరి
త్యజ్య చాతుర్మాసం గృహారంభనమ్,

తా. చైత్రమాసమునం గృహములను గట్టిచేసిన
యధికభయము కలుగును. వైశాఖమాసమునందు
గృహనిర్మాణము శుభముకలుగును. జ్యేష్ఠమాసము
నందు గృహములనుగట్టిన మరణము కలుగును. ఆషాఢ
మాసమునందు పశునాశనము. శ్రావణమాసమునందు
భృత్యవర్గములు చేరి సుఖింతురు. భాద్రపదమాసము

సంమగృహనిర్మాణము చేసినవారలకు రోగ
ములు కలుగును. ఆశ్వయుజమాసమునందు నూతనగృ
హములగట్టిన కలహము గలుగును. కార్తికమాసము
నందుగృహనిర్మాణము చేయుచుండిన ధనలాభము కలు
గును. మార్గశీర్షమాసమునందు గృహములం గట్టిన
గోధనము కలుగును. పుష్యమాసమున గృహము
గట్టిన అగ్నిభయము కలుగును. మాఘమాసమునందు
గృహనిర్మాణము నొనరించినవారలకు బహుపుత్రులు
కలుగుదురు. ఫాల్గుణమాసమునందు గృహములను గట్టిన
రత్నలాభము కలుగును. నానాశ్రీయును మరియు వైశాఖశ్రా
వణకార్తీకములు నాలుగును గృహారంభమునకు శుభ
ములని గ్రంథకర్త యభిమతము.

## మాసఫలము.

గృహసంస్థాపనం సూర్యే మేషస్థే తు శుభప్రదమ్,
వృషభే ధనలాభః స్యాత్ మిథునే మరణం ధ్రువమ్,
కర్కటే పశునాశం స్యాత్ సింహే తు బహుపుత్రదమ్,
కన్యా రోగం తులా సౌఖ్యం వృశ్చికే ధనవర్ధనమ్,
మహాహానిస్తు ధనుషి మకరే చాగ్నిజం భయమ్.
కుంభే తు రత్నలాభం స్యాత్ మీనే సద్భయమావహ
మ్, స్థిరరాశి స్థితే సూర్యే శుభం గృహకర్మసు.
చరే తు మధ్యమం విద్యాత్ ద్విస్వభావే తు నింది
తమ్.

తా. మేషమున సూర్యుఁడుండఁగా గృహముల నుకట్టినభయముకలుగును. వృషభమాసమునందుగృహములను నిర్మించినవారలకు ధనలాభము కలుగును. మిథునమాసమునందుమరణముసంభవించును. కర్కాటకమాసమున పశునాశనముగును. సింహమాసమునఁబుత్రవృద్ధియగును.కన్యామాసమున రోగములు కలుగును. తులామాసమునందు సౌఖ్యముకలుగును. వృశ్చికమాసమునందు ధనము వృద్ధియగును. ధనుర్మాసమునందు గొప్పహాని కలుగును.మకరమాసమున నగ్నిభయము కలుగును. కుంభమాసమునందు రత్నలాభము కలుగును. మీనమాసమున నధికభయము కలుగును. స్థిరరాసులగువృషభ సింహవృశ్చికకుంభమాసములుగృహారంభమున కుత్తమములు. చరరాశిమాసము లగుమేష,కర్కాటక, తులా, మకరమాసములుమధ్యమములు. ద్విస్వభావరాశిమాసములగు మిథునకన్యాధనుర్మీనమాసములునిందితములు .గనుక విచారించి మంచిమాసములయందు గృహములు గట్టుట యుచితమని యెఱుఁగవలయును.

గురుభార్గవయోరస్తే బాల్యవృద్ధత్వయోరపి.
చాతుర్మాస్యే సూర్యమాసే గృహకర్మ న కారయేత్,
గృహారంభప్రవేశాఖ్యం న కుర్యాత్ కర్కటశ్రావ
ణ.సింహశ్రావణమాసే తు శుభదం పరిదృశ్యతే,

తా. గురుశుక్రమూఢములయందును బాల్యవృద్ధత్వములయందును చాతుర్మాస్యములయందును శూన్యమాసములయందును గృహారంభ ప్రవేశములను చేయఁజనదు. మఱియుఁ గటక శ్రావణమునందును గృహారంభ ప్రవేశములను చేయఁజనదు. సింహశ్రావణమాసమునఁ జేసిన శుభము కలుగును.

## ద్వారనిర్ణయము

కర్కిమకరహరికుంభగతేఽర్కే
పూర్వపశ్చిమముఖాని గృహాణి,
మేషతౌళివృషవృశ్చికయాతే
దక్షిణోత్తరముఖాని చ కుర్యాత్. 14

అన్యథా యది కరోతి దుర్మతి
ర్వ్యాధిశోకభయనాశ మశ్నుతే,
మీనచాపమిథునాంగనమాసే
కారయే న్న గృహ మేవ భాస్కరే. 15

తా. కర్కాటక మకర సింహకుంభరాసులయందు సూర్యుఁడుండునప్పుడు పూర్వపశ్చిమ వాకిళ్లు కల గృహములను కట్టవలయును. మేషతులావృషభ వృశ్చికమాసములయందు దక్షిణోత్తరములయందు వాకిళ్లుగల గృహములఁ గట్టుట యుత్తమము. మీనధనుర్మిథునకన్యామాసములయందు నేదిక్కు వాకిలి

గలగృహములన్నియును కట్టఁగూడదు. కట్టినయెడల వ్యాధిభయము, మరణ భయము, నాశము మొదలగు ఫలములు కలుగును.

## వారఫలము

శశి కలహ మరిష్టంభాస్కరే వాగ్నిదాహం
హ్యశుభ మితి చ మందే భూమిపుత్రే వినాశమ్,
కవిగురుబుధవారాః సంభవంతే ప్రశస్తాః
ఇతి వదతి మునీంద్రైః స్థాపనానాం గృహాణి. 16

తా. సోమవారమున గృహారంభముఁ జేసి రేని కలహము, అరిష్టము కలుగును. భానువారమునఁ గట్టి రేని యగ్నిభయము కలుగును. శనివారమునఁ గట్టి రేని యశుభములు కలుగును. అంగారకవారమున నాశము కలుగును. బుధబృహస్పతిశుక్రవారములు గృహారంభమునకుఁ బ్రశస్తము లని మునులు చెప్పి యుండుటచేత నావారములయందు గృహములు గట్టవలయును.

## గ్రంథాంతరమందు.

సోమే శుక్రే సదా సౌఖ్యం బుధే జీవే చ విత్తదమ్,
కుజే సూర్యే సదా మరణం మందే తస్కరబాధకమ్.

తా. సోమశుక్రవారములయందు గృహనిర్మాణముఁ జేసి రేని యెల్లప్పుడు సౌఖ్యము కలుగును. బుధ

గురువారములయందు గృహనిర్మాణముచేయుటవలన ధనలాభము గలుగును. సూర్యాంగారకవారముల యందు సర్వదా దుఃఖమును శనివారమునందు తస్కరభయమును గలుగును

——నక్షత్రఫలము.——

మృగశిరకరపూషాహస్తమైత్రోత్తరాఖ్యా
శ్రవణ దితి జలేశా వాసవే ధన్యస్తిష్య,
బహుసుతధనధాన్యం స్థానం స్థాపనం స్యా
దితి వదతి మునీంద్రో మానవానాం గృహాణి. 18

తా. మృగశిర, హస్త, రేవతి, చిత్ర, అనూరాధ, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, శ్రవణము, పునర్వసు, శతభిషము, ధనిష్ఠ, అశ్వని, ఈనక్షత్రముల యందు గృహమును గట్టించిన వారు పుత్రులును ధనమును గలుగును.

శ్రవణాషాఢయోర్వైవ రోహిణీ చోత్తరాత్రయమ్,
ఆశ్రేషా మృగశీర్షం చ గురుణా సహ సంయుతమ్.
గురువారే కృతం వేశ్మ రాజయోగం తదుచ్యతే,
సద్గృహే రాజపుత్రస్య ప్రాజ్యం భవతి నిశ్చయమ్. 19

తా. శ్రవణము, పూర్వాషాఢ, రోహిణి, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరభాద్ర, ఆశ్రేష, మృగశీర్ష,

యీనక్షత్రములయందు బృహస్పతియుండఁగా గృహమును గట్టిన రాజయోగమనఁబడును. ఆయింటఁ బుట్టినవారు, రాజపుత్రులును రాజ్యముకలవారును అగుదురు. ఇది రాజయోగ మని చెప్పఁబడుచున్నది.

అశ్వినీ శతతారా చ విశాఖార్ద్రా చ చిత్రకమ్,
ధనిష్ఠా దితిగే శుక్రే సంయుక్తే శుక్రవాసరే. 20
గృహం నాటకశాలాం చ దేవాగారం కృతం శుభ
మ్, తద్వాసినః ప్రమోదన్తు చంద్రవత్పుష్టిమాప్ను
యాత్. 21

తా. అశ్వని, శతభిషము, విశాఖ, ఆర్ద్ర, చిత్త, ధనిష్ఠ, పునర్వసు, యీనక్షత్రములయందు శుక్రుఁడుండఁగ శుక్రవారమునందు గృహములు, నాటకశాలలు దేవాలయములు, నిర్మించిన నాగృహములయందుండువారలు శుక్లపక్షచంద్రునివలె దినదినము వృద్ధినొందుదురు.

అనూరాధా చ భరణీ స్వాతీ జ్యేష్ఠా చ భాద్రికమ్,
ధనిష్ఠా షట్సు ఋక్షేషు సంయుతే చ శనైశ్చరే 22
శనిప్రమోద యోగోఽయం ధనధాన్యాది సంగ్ర
హాన్, తస్మిన్ గృహం న కర్తవ్యం చోరబాధా భ
వేద్ధ్రువమ్. 23

అనూరాధ, భరణి, స్వాతి, జ్యేష్ఠ, పూర్వాభాద్ర, ధనిష్ఠ, యీయాఱునక్షత్రములయందు శని

యుండఁగా శనివారమునందు ధననిక్షేపము, ధాన్యమును పాతరలోనుంచుట చేయవలయును; కాని గృహారంభమును మాత్రము చేయఁగూడదు. చేసిరేని చోరబాధకలుగును.

మఘాచ రేవతీ చైవ కృత్తికా పుష్య ఏవ చ,
పూర్వాఫల్గుని హస్తాచ మూలం చైవ తు సప్తకమ్.
భూమిజా తేన సంయుక్తం కృతం చైవతు మందిరమ్,
అగ్నినా దహ్యతే క్షిప్రం పుత్రనాశం చ జాయతే. 25

తా. మఘ, రేవతి, కృత్తిక, పుష్యమి, హస్త, మూల, ఈయేడునక్షత్రములయందును అంగారకుఁడుండఁగా గృహమును కట్టరాదు. కట్టినయెడల నిప్పుచేత కాలిపోవును. పుత్రనాశముకలుగును.

## గృహారంభయోగ్యకాలము.

సుదినే వారనక్షత్రసుయోగకరణాన్వితే,
చంద్రానుకూలం ప్రాప్తేతు సులగ్నే శుక్లపక్షకే. 26

గృహారంభః ప్రకర్తవ్యః శ్శుభమాసే తు సర్వదా,
శుక్లత్పృతీయామారభ్య యావత్కృష్ణాతు సప్తమీ.
శుక్లపక్ష మితిజ్ఞేయం శేషంకృష్ణముదాహృతమ్,

తా. గృహమును కట్టినపుడు సుదినవారనక్షత్ర

యోగకరణములుకలదియు సుంచితారాబలచంద్రబ
లములు గలశుక్లపక్షమునను౦డు మంచిలగ్నమునందు
శుభమాసమునందుగృహారంభమును జేయవలయును.

### వృక్షములనఱుకుటకు యోగ్యకాలము.

కృశానునక్షత్రగతే చ భానౌ శుక్లేవిధౌ వైష్ణవ
కుంభసంస్థే, సదానుసంస్థే హ్యహిర్బుధ్న్యాఖ్యే కుర్వీ
తవృక్షాదిసకర్తసిద్ధిమ్.

తా. కృత్తికనక్షత్రమునందుండగను శు
క్లపక్షమునందును, శ్రవణనక్షత్రమునఁ జంద్రుండుం
డునప్పుడును, వృక్షములనఱకినను గీడుండదు. ఇట్టివృక్షములను
జెక్కఁజనదు. గృహములను కట్టిన స్థిరమగు
నని యెఱుంగనగును.

### వృక్షములు నఱుకుటకు యోగ్యకాలము

కృష్ణపక్షస్థతిథిషు మకరాంతేషు పంచసు, రోహి
ణీసహితే చాహ్ని బర్బరోఽపి న చాతురః.

తా. కన్యామాసము మొదలు మకరమాసాంత
మువఱకునున్నైదుమాసములందును పున్నమతిథికడచి
నపిదప కృష్ణపక్షమునందు పాడ్యమి, పంచమి, అష్టమి,
నవమి, దశమి, ఈయైదుతిథులయందు రోహిణీనక్ష
త్రము కూడినట్టైన నాదినమున నుబ్బుస్వభావముగల
తుమ్మచెట్టు నఱికినను పుచ్చదు.

### సౌరమాసములయందు వాస్తుపురుషస్థితి.

కన్యాదిమాసత్రితయే చతుష్కే వాస్తునాయకః,
ప్రాగాదిపశ్చిమోదీచ్యాం శిరో వాస్తుర్యథా
క్రమమ్. 30

తా. వాస్తుపురుషుండు మూఁడుమూఁడుమాసములకొక దిశచొప్పున నాలుగుదిశలం దుండును బరుండును. ఎట్లనిన; కన్యామాసము మొదలు వృశ్చికమాసమువఱకు మూఁడుమాసములయందు వాస్తుపురుషుండు తూర్పు శిరముంచుకొని దక్షిణమును జూచుచుఁ బరుండును. ధనుర్మకరకుంభమాసములు మూఁడింటియందును దక్షిణశిరముగ నుండి పశ్చిమమును జూచుచు నిద్రించును. మీనమేషవృషభమాసములు మూఁడింటియందుఁ బశ్చిమదిశయందు శిరముంచుకొని యుత్తరము జూచుచు నిద్రించును. మిథునకర్కాటకసింహమాసములు మూఁటియందును నుత్తరదిశయందుఁ దలనుంచుకొని తూర్పును జూచుచుఁ బరుండును.

### చాంద్రమాసములయందు వాస్తుపురుషస్థితి

నభస్యాదిషు మాసేషు త్రిషు త్రిషు యథాక్ర
మమ్, పూర్వాదిదిక్ష్వేషు మే వామపార్శ్వశాయీ
ప్రదక్షిణమ్. 31

తా. వాస్తుపురుషుండు భాద్రపదాశ్వయుజకా
ర్తికమాసములయందు తూర్పుదిశయందు తలనుం

చుకొనిపరుండి దక్షిణమును జూచును. మార్గశిర పుష్యమాఘమాసములు దక్షిణమున శిరము నుంచుకొని పడమరను జూచుచుఁ బరుండును. ఫాల్గునచైత్రవైశాఖమాసములు పశ్చిమదిశయందుఁ దలనుంచుకొని యుత్తరదిశను జూచుచుం బరుండును. జ్యేష్ఠాషాఢశ్రావణమాసములయందు త్తరదిశఁ దల నుంచుకొని తూర్పుదిశను చూచుచుఁ బరుండును.

యన్ముఖం వాస్తుపురుషో కుర్యా త్తద్వన్ముఖం
గృహమ్, ప్రతికూలే ముఖే గేహే శోకరోగభయా
వహమ్. 32

తా. ఏదిక్కును చూచును వాస్తుపురుషుఁడుండునో ఆదిశయందుఁ దలవాకిలి నుంచవలయును. అందుకు వ్యతిరేకముగఁ దలవాకిలి నుంచినయెడల శోకము, రోగము, భయము యివికలుగును.

### శంకుస్థాపనము.

పుత్రస్య నాశ శ్శిరసి ప్రఘాతే స్త్రియః క్షయః
పాదతలప్రఘాతే, ఘాతేషు పృష్ఠే భయరోగపీడా
స్త్రీపుత్రలాభం చ ధనం చ కుక్షౌ. 33

తా. శంకును వాస్తుపురుషుని శిరమున నిలిపితే ఆగృహయజమానునిపుత్రుఁడు నశించును. పాదస్థానమున నుంచితే యజమానునిభార్యనశించును. వాస్తుపు

రుషునిషేవున శంకును నిలిపి తే యజమానునికిభయము, శోకము కలుగును. కుక్షియందు శంకువు నుంచితే స్త్రీలాభము పుత్త్రలాభము, ధనలాభము కలుగును.

నవభాగం గృహక్షేత్రం కుర్యాన్మధ్యం త్రిధా
పునః, భాగద్వయమూర్ధ్వభాగే శేషం నాభిః
ప్రకీర్తితా. 34

తా. గృహమును కట్టందలంచిన ప్రదేశమునుతొ మ్మిది భాగములుచేసి శిరస్సుదిశనుండి క్రింద మూఁడు వాళ్ళును, పాదములకు పైన మూఁడువాళ్ళును విడిచి మధ్య మూఁడుభాగములలోను పైనున్న రెండువాళ్ళు విడిచి మిగిలినభాగము నాభిస్థానము కనుక నాప్రదేశమున శంకుస్థాపనము చేయవలయును.

## గృహనిర్మాణవిధి.

పూర్వదిశి స్నానగృహ మాగ్నేయ్యాం పాకమం
దిరమ్, దక్షిణే శైవ శయనం నైరృత్యే చాయుధం
గృహమ్. పశ్చిమే భోజనగృహం వాయవ్యే పశు
మందిరమ్, భండారం చోత్తరదిశి ఈశాన్యే దేవ
మందిరమ్. 36

తా. గృహనిర్మాణమునందుఁ దూర్పున స్నానగృహమును, ఆగ్నేయభాగమునందు వంటయిల్లును, దక్షిణదిక్కునందుఁ బడకటిల్లును, నైరృతిదిశయందు ఆయుధశాలను, పడమటిదిశయందు భోజనగృహ

మును వాయవ్య దిశయందు పశువుల కొట్టమును, ఉత్తరమునధనశాలయును, ఈశాన్యదిశయందు దేవ మందిరమును నుండవలయును.

—: ధ్వజాద్యాయములకు ఫలము. :—

ధ్వజే కృతార్థి మరణం చ ధూమే
సింహే జయం శ్వాన మనంతరోగమ్,
వృషే చరాజ్యం ఖరదుఃఖభాజం
గజే సుఖం వాయసనిష్ఫలం చ. 37

తా. గృహములను కట్టుటకు ధ్వజాయము శుభ మునిచ్చును. ధూమాయము మరణము నిచ్చును. సింహాయము జయము నిచ్చును. శ్వానాయము రోగము గలుగఁజేయును. వృషభాయము రాజ్యము నిచ్చును. ఖరాయము దుఃఖమును గలుగఁజేయును. గజాయము సుఖము నిచ్చును. కాకాయము కార్యనాశ మును చేయును.

ధనలాభం ధ్వజే వింద్యా ద్ధూమేచ కలహం భ వేత్, సింహేచ విజయం నిత్యం శ్వానే హాని ర్భవి ష్యతి. ధనలాభం వృషేచైవ ఖరే రాజభయం భవేత్, గజే పుష్టిశ్చ జానీయా ద్వాయసే శూన్య మాదిశేత్.

తా. ధ్వజాయముమీఁద ఇల్లుకట్టిన ధనలాభ ము కలుగును. ధూమాయమున గృహముకట్టిన కల

హము కలుగును. సింహాయమున నిల్లుకట్టిన విజయము కలుగుచుండును. శ్వానాయమున గృహము కట్టిన హానిసంభవించును. వృషభాయమున నిల్లుకట్టిన ధనసమృద్ధి యగుచుండును. ఖరాయమున గృహనిర్మాణ మొనరించిన రాజభయముకలుగును. గజాయమునందు గృహము నేర్పరచిన వంశవృద్ధి యగును. కాకాయమునఁ గట్టిన గృహమునకు ఫలములేకపోవుటయేకాక చెఱుపును కలుగును.

### ధ్వజాయమునకుఁ బ్రాశస్త్యము.

సింహే వృషే గజే చైవ స్వస్థానేషు శుభావహాః,
ధూమమేకం పరిత్యజ్య ధ్వజే సర్వత్ర పూజయేత్.

తా. సింహాయమున దక్షిణదిశయందు గృహములు కట్టవచ్చును. వృషభాయమునఁ బడమటిదిశయందు గృహముల నేర్పరుపనగును. గజాయమున కుత్తరదిశయందు గృహములు కట్టనగును. ధ్వజాయమున నొకధూమాయమును ఆగ్నేయదిశఁ దప్ప తక్కిన దిశలయం దన్నిటియందును గృహములం గట్టవచ్చును. సింహావృషభగజాయములు మూఁడును తమతమ దిక్కులకేకాని యితరదిక్కులకుఁ బనికిరావు. అయితే పశువులకొట్టమును వృషభాయమునఁ గట్టవచ్చును. కణజములు శస్త్రాలయములు గజాయమునఁ గట్టవచ్చును.

## రాశినిషేధము.

న గృహం వృశ్చికే పూర్వే ధూనుం మీనేకు యంభవేత్, కన్యాయాం దక్షిణే నాశం నైరృత్యాం నాశకర్కటే. ధనుషి వరుణశ్చైవ పవనే మరణం తథా, వృషభే మిథునే సింహే మకరే చ చతుష్టకే. బ్రహ్మస్థానంధ్రువం మృత్యు రన్యస్థానం శుభావహమ్.

తా॥ వృశ్చికరాశికలమనుజులు తూర్పున గృహము కట్టతగదు. కట్టిన హానికలుగును. మీనరాశికలవారు ఆగ్నేయమున నింట్లు కట్టఁగూడదు. కట్టిన నాశము కలుగును. కన్యారాశిజనులు దక్షిణమున నింట్లుకట్టఁ దగదు. కట్టినచో నంగీడుగలుగును. కటకరాశివారు నిర్ృతిదిశయందు గృహములు కట్టఁదగదు. కట్టిన నాశముగలుగును. ధనూరాశికలమనుజులు పడమటిదిశ నింట్లు కట్టఁదగదు. కట్టిన నశుభమగును. తులారాశి వారు వాయవ్యదిశయందు గృహములుఁ గట్టఁదగదు. కట్టిన మేలుగలుగదు. మేషరాశివారు ఉత్తరమున గృహములఁ గట్టఁదగదు. కట్టిన హానియగును. వృషభమిథున సింహ మకరరాసులవారు నలువురును బ్రహ్మస్థానమున గృహనిర్మాణము చేయఁదగదు. కట్టిన మృత్యుప్రదము. కనుక నితరదిశలయందు గృహములఁ గట్ట వచ్చును.

### గ్రాహ్యరాసులు.

మేషే సింహే ధనుః పూర్వే యామ్యే కన్యామృ
గోవృషః, తౌళి కుంభ ఘటః పశ్చాత్ కర్కిమీ
నాళిచోత్తరే. 42

తా. మేష సింహ ధనూరాసులకలవారు తూ
ర్పుదిశయందు గృహములు కట్టవచ్చును. దక్షిణదిశ
యందు కన్యా మకర వృషభ రాసులవారు గృహము
లు కట్టవచ్చును. తులా కుంభ మిథునరాసులవారు
పశ్చిమమున గృహనిర్మాణము చేయవలయును. కర్కా
టకమీన వృశ్చికరాసులవారు ఉత్తరమున గృహముకట్ట
వచ్చును.

గృహేశపతిరాశేస్తు రిఫాష్టనవవర్జితాః,
రాశయశ్శుభదా ప్రోక్తా గృహాస్య మునిభిస్సహా.

తా. గృహపతి రాశిమొదలు గృహరాశివఱకు
లెక్కించఁగా ౧౨, ౮, ౯ సంఖ్య వచ్చినయెడల విడిచి
పెట్టవలయును.

స్వగణం చోత్తమం ప్రోక్తం మధ్యమం దైవమా
నుషమ్, దైవం చ రాక్షసం చైవ కలహం స్యా
త్సదా గృహే. మానుషం రాక్షసం చైవ మృత్యు

రాప్నోతి చ ధ్రువమ్, రాక్షసం మానుషం తథైవ
గృహీ చ ఋణవాన్ భవేత్.

తా. గృహనక్షత్ర గృహపతినక్షత్రములు నొక గణమైన సుక్షేమముగ శుభము కలుగును. దేవమనుష్యగణములైన సమధ్యమఫలమునిచ్చును. దేవరాక్షసగణములైనయధమము, కలహముకలుగును. మానుషరాక్షసగణములైన గృహమున మరణము సంభవించును. రాక్షసమనుష్యగణములైన గృహయజమానుఁడప్పువడును.

### దిక్ఫలము.

శోభనం ధనలాభం చ శోకం మరణమేవ చ,
చతుర్దిక్షుచ విజ్ఞేయం దక్షిణాదిషుచోన్నతమ్. 45

తా. ఇంటిపొడవు దక్షిణదిశయందు పడమరలోనున్న మంచిది. ఉత్తరదిశయందు తూర్పుననున్న శుభముకలుగును. దక్షిణమును తూర్పుదిశ పొడవుగనున్న శోకమును, ఉత్తరముననఁ బడమటిభాగము పొడవుగనున్న మరణముకలుగును

### గోడ పరిమితి.

బ్రహ్మక్షత్రియయోర్భిత్తి రుచ్యతే దశపంచ,
విట్శూద్రా నవవిజ్ఞేయం ప్రాగ్దేశే ప్రాకృతేష్వపి.

తా. బ్రాహ్మణ క్షత్రియులకు నింటిగోడ పది జానలు పొడ వుండవలయును. వైశ్యశూద్రుల కింటి గోడ తొమ్మిది జానల పరిమితిపొడ వుండవలయును. ఇది ప్రాగ్దేశమునందుఁ బ్రాకృత సంప్రదాయము.

భిత్తి ర్విదార్యమాణా తు చోరైర్ధనవినాశనమ్,
బహిర్గతా తు యా భిత్తి ర్గృహస్వామిభయావహమ్.
అభ్యంతరగతా సైవ స్త్రీణాం మృత్యుభయం
భవేత్, లోష్టం బాహుళ్యభిత్తౌ తు కృషిదారిద్ర్య
మాదిశేత్. నాతిస్థూలం నాతికృశం నాత్యుచ్ఛం నా
తికుబ్జకమ్, హస్తద్వయ ప్రమాణేన భిత్తిం కుర్యా
ద్విచక్షణః. సుఖజానుప్రమాణం తు ధనసౌఖ్య
వివర్ధనమ్,

తా. ఇంటికిఁ బెట్టినట్టి గోడవిరిసినయెడల నా యింటిలో దొంగలుపడి ద్రవ్యము నపహరింతురు. అగోడ బయలుకు విరిసి పడిన గృహ యజమానునికి భయము కలుగును. లోపలకు విరిసిపడిన నింటనుండు స్త్రీలకు మృత్యుభయము కలుగును. గోడమట్టియం దుఁ గుండపెంకు లుండిన కృషి నష్టము, దారిద్ర్యము కలుగును. గోడ మిక్కిలిమందము పనికిరాదు, మిక్కిలి సన్నము పనికిరాదు మిక్కిలి పొడ వుండఁగూడదు. మిక్కిలి పొట్టియు గూడఁదగదు. రెండుమూరల వెడ

ల్పుకాని రెండుజానలవెడల్పుగాని గోడ మందము పెట్టినయెడల ధనము సౌఖ్యము వృద్ధిపొందును.

వంశాగ్రలగ్న మానీత మాయామే ధ్వజముత్తమమ్. స్వామ్యంగుష్ఠ ప్రమాణేన నవో ద్వ్యాభమా ప్రమాణతః, ధూమే చాగ్నిభయం చైవ శ్వానామే తు ధనక్షయః. ఖగే తు కలహం చైవ ధ్వాంక్షే సర్వభయావహమ్, స్వదిక్షు స్వయమేవ స్యాత్ ధ్వజస్సర్వత్ర పూజితః. ఏవం జ్ఞాత్వా గృహంకుర్యాత్ పూర్వే దిక్షు ప్రమాణతః,

తా. పొడవు వెనుకగాకట్టి యింటికి నడిమిదూలము పైనుండు వెన్నుగాడినుండి దారమును విడిచిగాని కాయింటిపొడవును యజమానుని యంగుష్ఠముతో గొలచి పండ్రెండుతో సివేసి యాలెక్కయందు ధ్వజాయమైన నుత్తమము, ధూమాయమైన నగ్నిభయము, శ్వానాయమైన ధనక్షయము, ఖరాయమైన కలహము, కాకాయమైన భయము కలుగును. సమస్త దిక్కులయందు సింహద్వారములు మంచివిగాని ధ్వజాయము నన్నిదిశలయందును మంచిది. ఈసంగతి నెఱింగి తూర్పు మొదలగుదిశలయం దిండ్లు కట్టవలయును.

### అష్టవిధకవాటకములు.

పాంచాల వైదేహిక కౌరవాఖ్యం
రాజన్యకం మాగధ శూరసేనే,
తథా సగాంధార మవంతికాఖ్య
మిత్యష్టకం చైవ గృహప్రమాణమ్. 54

తా. పాంచాలవాటము, వైదేహవాటము, కౌరవవాటము, రాజన్యవాటము, మాగధవాటము, శూరసేనవాటము, గాంధారవాటము, అవంతివాటము లెనిమిది భేదములు.

దేవాగారే ష్వవంతి స్యాత్ గాంధారం హాస్తి
శాలకమ్, శూరసేనం నృపాణాంచ ద్విజానాం
మాగధం తథా. కౌరవ్యం వైశ్యజాతే స్తు శూ
ద్రే వైదేహికంతథా, సర్వ త్పాంచాలికం చైవ
కౌరవ్యం సర్వజాతిషు. 55

తా. దేవాలయములకవంతీవాటము మంచిది. ఏనుగుల యింటికి గాంధారవాటము శుభము, శూరసేనవాటము క్షత్రియులకు శుభము, బ్రాహ్మణులకు మాగధవాటము త్తమము, వైశ్యులకు కౌరవ్యవాటము, శూద్రులకు వైదేహవాటము, సంసారులకు పాంచాలవాటము శుభము నిచ్చును. సకలజాతులకుఁ గౌరవ్యవాటము త్తమము.

గృహావిస్తారకం సూత్రం చతుష్కృత్వా ప్రయ
త్నతః, తత్త్రైకేన సమాయుజ్యాథ ముద్ధృత
యత్నతః. తత్ర తేన ప్రమాణేన ప్లవపాంచాల
ముచ్యతే, సార్ధాంగుళిద్వయే నైవ ఏకైక మాధి
కం కురు. వైదేహం కౌరవం చైవ రాజన్యం
మాగధం తథా, శూరసేనంచ గాంధారం ప్లవం
చావంతికంతథా. సర్వమేకత్ర సంయుక్తం సార్ధం
సప్తదశాంగుళమ్, ప్లవప్రమాణకం ప్రాహ శౌన
కో మునిపుంగవః. 59

తా. ఇంటివెడల్పు త్రాడును నాలుగుపాళ్లు చేసి మఱియొకపాలుకలిపి యాత్రాటిరెండుకొనలును గోడకొనలను పట్టి నడిమిత్రాడుకొన నొత్తితే దానిపేరు పాంచాలవాట మనిపించుకొనును. దీనినే ప్లవపాంచాల మనియు చెప్పుదురు. దానిపైన రెండున్నరయంగుళములు చేర్చిన యెడల వైదేహావాటమగును. దానికి రెండున్నరయంగుళములు చేర్చిన కౌరవ్యవాటము దానిపైన రెండున్నరయంగుళములను చేర్చితే రాజన్యవాట మనిపించుకొనును. దానికి రెండున్నరయంగుళములను చేర్చిన మాగధవాట మనిపించుకొనును. దానికి రెండున్నర యంగుళములఁ జేర్చిన శూరసేన

వాట మనిపించుకొనును. దానిపైన రెండున్నరయం గుళము లుంచితే గాంధారవాట మనిపించుకొనును దానికి రెండున్నర యంగుళములఁ జేర్చిన నవంతీవాట మగును. అన్ని వాటముల యందు నేర్పించిన యం గుళములు పదియేడున్నర యంగుళ మని తెలియవల యును.

అకవాటా న్వివిచ్ఛిన్న మకృత్వా బలి భోజనమ్,
గృహా ప్రవేశం కురుతే శోకరోగభయ ప్రదమ్. 60

తా. క్రొత్తగాఁ గట్టినగృహమునకుఁ దలుపులు వెట్టకయు బలిభోజనమును బెట్టకయు గృహప్రవేశ ముచేసినయెడల దుఃఖము రోగము భయము గలు గును.

తస్మిన్ విభవసాధ్యం చ గృహం కుర్యాత్ప్రమాణతః,
అధా తస్మిన్న భవతి దోషో భవతి నిశ్చయః. 61

తా. తనయైశ్వర్యమునకుఁ గొలఁతకుసరిగా గృ హమును కట్టవలయును. అంతేమైనను దక్కువ యెక్కువ లున్నయెడల దోషముకలుగుటనిశ్చయము.

### ద్వారబంధలక్షణము

అత్యుచ్ఛ్రం చే చోరభయ మతిహీనే క్షుధాభ

యమ్, చతుష్షష్ట్యంగుళోత్సేధం చతుస్త్రింశ
చ్చ విస్తరమ్. 62

తా. ద్వారము మిక్కిలి పొడవుగనుండిన దొంగలభయముకలుగును. మిక్కిలి తక్కువగనుండిన నాకలిభయము. కనుక నిల్లుచేయుక 64 అంగుళములపొడవును 34 అంగుళములవెడల్పుకలద్వారము లుండవలయును.

మతాంతరము.

ఉత్సేధనం సప్తభాగం స్యాద్విస్తారం పంచభాగతః,
ద్వారాణా మపి సర్వేషాం ద్వారబంధం ప్రమాణతః. 63

తా. ద్వారమునకు పొడవు సప్తప్రమాణ ముండవలయును. అనగా నేడంగుళపరిమితిగా నుండవలయును. వెడల్పు అయిదుఅంగుళము లుండవలయును. ఇట్లుచేసినయెడల శుభము కలుగును.

స నేనే జన్మరాశీనాం ముఖం దక్షిణత శ్శుభమ్,
పృష్ఠతో వామ్యతశ్చైన కార్యహానిర్ధనక్షయం 64

తా. సనజన్మరాశికి నెదురుగనుండి కుడివైపున వాకిలిపెట్టితే శుభము. ఆరాశికి వెనుకభాగమున నున్నను ఎడమదిక్కున నున్నను ధననాశనమును గార్యహానియు నగునని తెలియవలయును.

## గృహము లోపలివాకిళ్లు.

నవభాగం గృహం కుర్యాత్ పశ్చిమే యామ్య
పంచకే, శ్రీభాగం చోత్తరంపూర్వం శేషం ద్వా
రం ప్రకల్పయేత్. 65

తా. లోపలిగృహములకు దక్షిణప్రక్కగోడను తొమ్మిదిభాగములు జేసి తూర్పు మూఁడుభాగములను, బశ్చిమమున నైదుభాగములను విడిచి మధ్య భాగమున ద్వారము నుంచవలయును. ఉత్తరపు వాకిలి యింటికిఁ బడమర నైదుభాగములును, దూర్పున మూఁడుభాగములును విడిచి మధ్యమునను౦డుభాగమున వాకిలి నుంచేది. తూర్పువాకిలి యింటికిదక్షిణమున మూఁడుభాగములును, ఉత్తరమున నైదుభాగములను విడిచి మధ్యభాగమున ద్వారముపెట్టేది. పడమటివాకిలియింటికి దక్షిణమున నైదుభాగములును నుత్తరమున మూఁడుభాగములును విడిచి మధ్యభాగమునందు వాకిలి పెట్టిన శుభము కలుగును.

అష్టావష్టప్రతిదిశం ద్వారాణా ముపకల్పయేత్,

తా. ప్రతిదిశయందు ౮ చొప్పునఁ గొలిచి వాకిలి నుంచవలయును.

## ప్రాగ్ద్వార ఫలము.

హాని ర్నిస్సత్వమర్థాప్తి ర్నృపపూజామహాధనమ్.
అతిశోక మతిక్రోధం భీతి ర్దిశి శచీపతేః,

తా. తూర్పుగోడను ఎనిమిదిభాగములు చేసి ప్రదక్షిణముగాఁ గొలిచిన, ౧ హాని, ౨ నిస్సత్వము, ౩ అర్థలాభము, ౪ రాజపూజ్యత, ౫ ధనలాభము, ౬ అధికశోకము, ౭ అతిక్రోధము, ౮ భీతి. తూర్పు వాకిలిఫల మని తెలియవలయును.

## దక్షిణద్వారఫలము.

నిర్ధనం బంధనం భీతి రర్థాప్తి ర్ధాన్యవర్ధనమ్. 66
అనాతంకం వ్యాధిభయం నిస్సత్వం దక్షిణేదిశి,

తా. దక్షిణపుగోడ కొలిచి ౮ భాగములు సేయఁగా నందు మొదటిభాగమున వాకిలి ధనహాని, రెండవ భాగమునవాకిలినుంచినఁ గారాగృహవాసము, మూఁడవభాగమున భీతి, నాలవభాగమున లాభము, ఐదవభాగమున ధాన్యలాభము, ఆఱవభాగమున సకలయత్నజయము, ఏడవభాగమున వ్యాధిభయము, ఎనిమిదవభాగమున బలహీనము, ఈఫలములుకలుగును.

### పశ్చిమద్వారఫలము.

పుత్రహాని శ్శత్రువృద్ధిః లక్ష్మీ ప్రాప్తిర నాగమన్. 67
సౌభాగ్య మతిదౌర్భాగ్యం దుఃఖం శోకం చ ప
శ్చిమే,

తా. పశ్చిమపుగోడను కొలిచి ౮ పాళ్లుచేయఁగా (౧)పుత్రహాని(౨)శత్రువృద్ధి (3) లక్ష్మీప్రాప్తి (౪)ధనాగమము(౫) సౌభాగ్యము (౬) దౌర్భాగ్యము (౭) దుఃఖము (౮) శోకము ఈఫలములుకలుగును.

### ఉత్తరద్వార ఫలము.

కళత్రనిందా నిస్సత్త్వం హానిర్ధాన్యధనాగమమ్. 68
సంప ద్వృద్ధి ర్మహాభీతిరామయోదిశి చోత్తరే,

తా. ఉత్తరపుదిక్కు గోడను కొలిచి ౮ భాగములుచేయఁగా (౧) కళత్రహాని (౨) బలహీనత (3) హాని (౪)ధాన్యవృద్ధి (౫) ధనవృద్ధి (౬) సంపద్వృద్ధి (౭) మహాభీతి(౮) రోగము. ఈఫలములు కలుగును.

ఈచెప్పినవి లోపలివాకిళ్ల ఫలములని తెలియవలయును.

### తలవాకిలినుంచుపద్ధతి.

మీనవృశ్చికకర్కాణీశ్రే మకరాంగనమన్మథ యా
మ్యదిశి, వారుణ్యాం న్యసతులాకుంభేఅజహారధన్విషే
ఉత్తరపృథ్వీ. 69

తా. మీనవృశ్చిక కర్కాటక రాసులవారు తూర్పున దర్వాజా లుంచుట శుభము. మకరకన్యామిథున రాసులవారు దక్షిణదిశయందు దర్వాకిలినుంచుట మంచిది. వృషభతులాకుంభ రాసులవారు పడమటి వాకిలి నుంచుట శుభము. మేషసింహధనూరాసుల వారు ఉత్తరపుదిశయందు తలవాకిలినుంచుట శుభమని తెలియవలయును.

## ఏకాదశసర్గము.

భూటర్ఘాః పరిఖాప్రాకారగోపురసంయుతాః నద్యస్సంస్థాః
దృష్టైర్దర్శితాః ద్వారప్రాకారరథ్యాశ్చ గృహాణ్యన్యాని సర్వశః
వశేషాః క్రమశః, యత్తాంశ్చ గృహాణ్యాదంతానద్యాశ్చ
లభ స్తోత్రస్తుగంగ్రహే, స్వస్వయుక్తవిభాగాని
చ తథా యోగార్థసిద్ధ్యంతకాః. 70

సమాప్తము.

---

చెన్నపురి : 'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము—1921.